# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 01 డిసెంబరు, 2025 | పేజీలు : 06


## పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు



వివరాలు మెయిన్‌లో

# సిపిఐ సర్పంచ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వండి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌కు అజయ్‌సారథిరెడ్డి వినతి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ నియోజకవర్గంలో ముదుపుగల్, కోరుకొండ పల్లి, దామ్య గ్రామపంచాయతీ సర్పంచులు గా సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని మహబూబాబాద్ ఎమ్మెల్యేకు ఆదివారం జాబితాను అందించి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌తో అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కలిసి ముందుకు పోతున్నామని రానున్న కాలంలో కాంగ్రెస్ సిపిఐ కలిసి అన్ని ఎన్నికల్లో ముందుకు పోదామని ఒకరి కొకరం సహకరించుకొని మానుకోట అభివృద్ధికి కృషి చేద్దామని కోరారు. ముఖ్యంగా మహబూబాబాద్ మండలంలోని ముదుపుగల్ గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్ సర్పంచ్ అభ్యర్థిగా మరియు దామ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ లింగ్యానాయక్ కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామ సర్పంచ్ సిపిఐ అభ్యర్థిగా కేసముద్రం మండల సిపిఐ కార్యదర్శి చొప్పరి శేఖర్ లకు అవకాశం కల్పించి కృషి చేయాలని అజయ్ సారథిరెడ్డి ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురుగనాయక్ స్పందించి తప్పకుండా భవిష్యత్తులో సిపిఐ కాంగ్రెస్ కలిసి ముందుకు పోదామని ఈ ఎన్నికల్లో కూడా అలాగే ముందుకు పోదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, జలగం ప్రవీణ్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, రమేష్ ఉన్నారు.

# నెక్కొండలో కాంగ్రెస్ ఎన్నికల నగారా..!



### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి హాల్‌లో ఆదివారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత సమావేశం ఉత్సాహాన్ని నింపింది. గ్రామాల్లో అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని, గ్రామాల ఆత్మాభిమానాన్ని ద్రోహం చేసిన వారిని క్షమించే ప్రశ్నే లేదని ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాకాంక్షలను నెరవేర్చే పాలన అందిస్తున్నారని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా వివరించే చిన్న బాధ్యతా ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. మండలంలో మెజార్టీ సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవాలంటే జట్టు భావంతో, ప్రజల నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీపై విశ్వాసం ఉంచిన ప్రజలకు సమాధాన అభివృద్ధితో ఇవ్వాలని, మన బలం ప్రజలేనని దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. సభలో కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామనందం, జిల్లా కిసాన్ సెల్ నాయకులు బొంపెల్లి దేవేందర్‌రావు, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, గరికపాటి హనుమంతరావు, బండి శివకుమార్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, హనుమాన్ దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, తాడిపత్రి నాగేంద్రమ్మ, రామారావు శిరీష, రాచకొండ రఘు, ఆవుల శ్రీనివాస్, తిరుమల్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు విజయ స్వామి, చల్ల పాపిరెడ్డి, కొల్లు వెంకట సుబ్బారెడ్డి, గంధం సుధాకర్, యువ నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై వ్యూహాలను చర్చించారు. కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, నాయకత్వంలో స్పష్టమైన దిశ కనిపించిందని పాల్గొన్న వారు తెలిపారు. ఈ సమావేశంలో నెక్కొండ మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలకు కొత్త దిక్సూచిలా నిలిచినట్లు స్థానిక ప్రాంతీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

### మండలంలో అందుబాటులో లేని

# 108 అంబులెన్స్ సేవలు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** కన్నాయిగూడెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రభుత్వ వాహనం 108 అంబులెన్స్ వాహనం గతం పది రోజుల నుండి కనబడడం లేదు. దీనితో మండల ప్రజలు 108 అంబులెన్స్ వాహనం ఏమైందని ఏదైనా అత్యవసర సమయంలో పిహెచ్‌సికి వస్తే నిరాశ చెందుతు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సమయంలో రాష్ట్రంలో మారుమూల ఏజెన్సీ అటవీ సుదూర ప్రాంతం నుండి మెరుగైన వైద్యం కోసం అత్యవసర సమయంలో పెద్ద హాస్పటల్‌కు చేర్పించే విధంగా రాష్ట ప్రభుత్వం నిర్ణయం మేరకు పిహెచ్‌సిలో అందుబాటులో ఉండేది. నిరుపేద ప్రజలకు ఉపయోగపడే 108 అంబులెన్స్ వాహనం స్థానిక పిహెచ్‌సి ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో పల్లె ప్రాంత ప్రజలు 108 అంబులెన్స్‌కు ఏమైందని, ఎక్కడ పోయింది ఏదో తెలియని ఆందోళన చెందుతున్నారు. పిహెచ్‌సి పరిధిలో అనారోగ్యంతో ఏదైనా అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం కోసం రోగులు కన్నాయిగూడెం పిహెచ్‌సికి వస్తే ములుగు జ ఇల్లా 9 మండలాల పరిధిలోని 108, అంబులెన్స వాహోనం ఎక్కడ నుండి కన్నాయిగూడెం పిహెచ్‌సికి వస్తుందో పేషెంట్లకు తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వ జిల్లా వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి 108 అంబులెన్స్ వాహనం అందుబాటులోకి తెచ్చి ఏజెన్సీ గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించి పేద ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.

**108 అంబులెన్స్ వాహనాన్ని అందుబాటులోకి తెస్తాం ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ అల్లి మధుకర్, పిహెచ్‌సి కన్నాయిగూడెం**

కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే 108 అంబులెన్స్ వాహనం ప్రస్తుతం వాహనం రిపేర్‌కు వచ్చింది. కాగా జిల్లా అధికారులకు సమాచారం అందించాం, రిపేర్ చేయిస్తున్నాం. మరో మూడు రోజుల్లో మండల ప్రజలకు 108, అంబులెన్స్ వాహనం అందుబాటులోకి తీసుకొస్తాం మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం, ప్రస్తుతం కన్నాయిగూడెం పిహెచ్‌సి అత్యవసర కేసులు ఏటూరునాగారం 108 అంబులెన్స్ వాహనంతో కొనసాగిస్తున్నాం.



## అనాథలు వృద్ధులకు దాతల చేయూత అవసరం

**ప్రజాపక్షం/సంగెం:** మండలంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత అనాథలు, నిరుపేద వృద్ధులను గజగజ వణికిస్తోంది. చలికాలం మొదలవడంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో, కనీస రక్షణ లేని నిరుపేద విద్యార్థులు, అనాథ వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారింది. 130 మందికి దుప్పట్లు అవసరం సంగెం మండలంలో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులు, కొడుకుకూతురు లేక ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు దాదాపు 130 మంది ఉన్నట్లు అంచనా. వీరిలో చాలా మంది కటిక పేదరికంలో మగ్గుతూ కనీసం ఒక్క దుప్పటి కూడా కొనుక్కోలేని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం చలి తీవ్రత పెరిగినందున, వీరికి తక్షణమే దుప్పట్ల అవసరం ఎంతైనా ఉందని పలువురు సామాజిక కార్యకర్తలు దృష్టికి తీసుకువచ్చారు. దాతలు ముందుకు రావాలి ఈ కష్ట కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, సామాజిక సేవకుడిగా పులి రాజశేఖర్ గారు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులు, ఒంటరి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. పులి రాజశేఖర్ గారి విజ్ఞప్తి ప్రస్తుతం చలి పులిని తట్టుకోవడానికి వీరికి కేవలం దుప్పట్లు మాత్రమే రక్షణ. దాతలు మంచి మనసుతో ముందుకు వచ్చి, మానవతా దృక్పథంతో ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేసి ఈ నిరుపేదలను ఆదుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను దాతలు తమ వంతు సహాయంగా దుప్పట్లు అందించి, ఈ 130 మంది నిస్సహాయులకు వెచ్చదనాన్ని ఇవ్వాలని పులి రాజశేఖర్ గారు విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, పల్లా సుందర్ రాంరెడ్డిలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం గ్రామస్థాయిలో ప్రచారం మొదలుపెట్టాలని, అందులో భాగంగానే మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో గులాబిజెండా ఎగిరే విధంగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలన్నారు. పెద్దమడూర్ సర్పంచ్ కైవసం చేసుకుంటామని, ఏదైమైనా మనమందరం కలిసికట్టుగా పనిచేసి మన అభ్యర్థుల గెలుపును మాజీ మంత్రి దయాకర్ రావుకి కానుకగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, నాయకులు హనుమంతు, ఉమేష్, రాములు, గిరి, వెంకటేష్, పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి సంకీర్త్

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని వెలిశాల,గర్మిళ్ళపల్లి క్లస్టర్‌లోని నామినేషన్ కేంద్రాలను సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను ఆదివారం భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ పరిశీలించారు.స్థానిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా మండలంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు భయ భ్రంతులకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సంపూర్ణ భద్రత వాతావరణం కల్పించడంలో పోలిస్ శాఖ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ దగ్గు మల్లేష్,ఎస్సై సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వరంగల్ యొక్క అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అధ్యక్షతన వరంగల్‌లోని అండర్ బ్రిడ్జి రోడ్డు ముందర భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వాటాదారులందరిని ఆహ్వానిస్తూ బ్యాంక్ యొక్క అభివృద్ధిని తెలిపారు. ప్రస్తుతం బ్యాంక్ 414 కోట్ల వ్యాపారంతో దిగ్విజయంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. బ్యాంక్ యొక్క వ్యాపార విస్తీర్ణాన్ని పెంచుతూ సభ్యులు రిజిస్టర్ బై నెంబర్ 2 సవరించుటకు తాము ఆమోదం ఏకగ్రీవంగా తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి బ్యాంక్ పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ తోట జగన్నాథం, డైరెక్టర్లు చకిల ఉపేందర్, మంద స్వప్న శ్రీనివాస్, బానోతు సీతా మహాలక్ష్మి, శంకర్ నాయక్, ఏవి సత్యమోహన్, వడ్నాల సదానందం, నీలం మల్లేశం, మహమ్మద్ సర్వర్ పాషా, పత్తి కృష్ణ, పొన్న హరినాథ్, డైరెక్టర్లు, కోఆపరేటివ్ ఆఫీసర్‌లు అన్నమనేని జగన్ మోహన్ రావు, బ్యాంక్ సిఈఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైబర్ డే




**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలోని బాలాజీ టెక్నో స్కూల్ (సీబీఎస్ఈ)లో ఘనంగా నేషనల్ సైబర్ డే ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్( సీబీఎస్ఈ) ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెల (ఎన్‌సిఎస్ఏఎం) పాటిస్తారని, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, డిజిటల్ ప్రపంచంలో తమను తాము రక్షించుకోవడానికి సహాయం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ ప్రచారానికి సైబర్ జాగృత్ భారత్ (సైబర్ సురక్షిత భారతదేశం) వంటి ఇతివృత్తాలను ఉపయోగిస్తారు. సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, సురక్షితమైన డిజిటల్ అభ్యాసాలు, ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఎలా ఉండాలో ప్రజలకు నేర్పించడం,సైబర్ భద్రతను ప్రోత్సహించడం, సైబర్ స్పేస్ భద్రత, స్థితిస్థాపకతను మెరుగుపరచడం మొదలైనవి, నేషనల్ సైబర్ డే యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అనవసరమైనటు వంటి లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఇతరులకు చెప్పకూడదని తెలియజేశారు. అనంతరం ఎన్‌సిసి పదవ బెటాలియన్ థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో నేషనల్ సైబర్ డే విషయంపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల రాజకీయ యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన బిసి శ్రేణులు



**ప్రజాపక్షం/నర్సంపేట :** హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద బిసి జేఏసి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే బిసిల రాజకీయ యుద్ధభేరి సభకు బిసి జేఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల నుండి ప్రత్యేక వాహనాలలో 60 మంది బిసి నాయకులు, మహిళలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు కడారి సురేష్ యాదవ్, మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బర్ల యాకయ్య, మారపాక రమేష్ ముదిరాజ్, కొలిపాక సుధాకర్, మంచోజు సత్యనారాయణ, శీరంశెట్టి రాజేందర్, మద్దెల కొమురయ్య యాదవ్, చెన్నూరి స్వామి ముదిరాజ్, మరాటి కట్టయ్య, ఉప్పరి స్వామి ముదిరాజ్, అమ్మ రమేష్, నిమ్మనబోయిన ప్రభాకర్ ముదిరాజ్, అఖిల్, వెంగళ సరోజన, దూదిమట్ల కొమురు మల్లు, చుంచు స్వరూప, బయ్య స్వర్ణ, మాటేటి శైలజ, అంకాల సుజాత, నాగెల్లి సులోచన, శారద, స్పందనలతో పాటు బిసి సంఘం నాయకులు తరలివెళ్లారు.

## కబడ్డీ పోటీలలో విజయం సాధించాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఖిలా వరంగల్ మండలంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్‌హాల్‌లో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికల కబడ్డీ జట్టు శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా బాలికల జట్టు సమిష్టి కృష్టితో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇన్ని వసతులు కల్పించిన మున్నూరు కాపు సంఘాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన మున్నూరు కాపు పరపతి సంఘం(ఎంకె) అధ్యక్షులు తోట రమేష్, కార్యదర్శి లక్కాకుల శ్యామ్, వైస్ ప్రెసిడెంట్ బొల్లం ప్రతాప్, కోశాధికారి బండి మోహన్‌లు క్రీడాకారులకు మ్యాట్ షూస్, షార్ట్స్ అందించి వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సబ్ జూనియర్, జూనియర్, కబడ్డీ జట్లకు మున్నూరు కాపు సంఘ భవనంలో భోజన వసతితో పాటు అన్ని వసతులు కల్పిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌లు మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీలలో 51వ జూనియర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు నల్గొండ జిల్లాలోని హలియాలో జరిగే టోర్నమెంట్‌లో బాలబాలికల జట్లు పాల్గొంటాయని వారు తెలిపారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్‌రెడ్డి రామ్‌రెడ్డి క్రీడా దుస్తులను, భోజన వసతి అందించారు. బాలికల కబడ్డీ శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఆకుల సారంగపాణి, అడ్వైజర్ బిన్నీ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ కక్కెర్ల మల్లికార్జున్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, కబడ్డీ క్యాంప్ ఇన్‌చార్జి మీర్జా ఇనాయతుల్లా బేగ్ అత్తర్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు శ్రీకాంత్, శ్రవణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నెక్కొండలో పోటాపోటీగా సభలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. మహేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బిఆర్ఎస్ సమావేశంలో మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోకుండా ఎన్నికల దరిదాపుల్లో కొత్త హామీలతో ప్రజలను మోసగిస్తుందని, బిసి రిజర్వేషన్ల పేరుతో చేసిన తప్పులను తీవ్రంగా ఎత్తి చూపారు. ఇదే సమయంలో వాసవి ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి పాల్గొని పార్టీ శక్తిని ప్రదర్శించారు. రెండు పార్టీల సమావేశాలు పోటాపోటీగా కొనసాగుతుండడంతో నెక్కొండలో రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగింది.

## కుంటపల్లిలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని కుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత చల్లా ధర్మారెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## డిస్నీల్యాండ్ ఈ టెక్నో ఉన్నత పాఠశాలలో సిల్వర్ జూబ్లీ క్రీడా ఉత్సవాలు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ శివారులోని డిస్నీల్యాండ్ ఈ టెక్నో ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు,టీచర్లకు మూడు రోజుల పాటు క్రికెట్, చెస్,వాలీబాల్,రన్నింగ్, ఖోఖో,కబడ్డీ,తదితర క్రీడా పోటీలు శుక్రవారం నుండి ప్రారంభించినట్లు డిస్నీల్యాండ్ ఈ టెక్నో ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుడు దయ్యాల సదయ్య,డైరెక్టర్ దయ్యాల రాకేష్ భాను మీడియాకు తెలిపారు.ఈ క్రీడా పోటీల్లో 700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల సదయ్య, బి.లక్ష్మి నివాసం,డైరెక్టర్లు బి శోభారాణి,దయ్యాల రాకేష్ భాను,దయ్యాల దినేష్ చందర్,వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్చక సమాఖ్య విస్తృత స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ లోని బ్రాహ్మణ భవన్ లో ఆదివారం తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ ఆధ్వర్యంలో వివిధ దేవాలయాల అర్చకులతో అర్చక సమాఖ్య సభ్యులతో విస్తృత స్థాయి సమావేశం సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో అర్చకుల సమస్యలపై ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలపై చర్చించడం జరిగినది. సమావేశంలో చర్చించిన విషయాలను రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ పాల్గొని మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి నరసింహ చార్యులు, తెలంగాణ అర్చక సమాఖ్య నగరశాఖ అధ్యక్షులు వరియోగుల శ్రీనివాస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాలాంజనేయ దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ కొత్త బస్టాండ్ రోడ్ లో గల బాలాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఆదివారం ఎన్నికైంది. ఈ సందర్భంగా బాలాంజనేయ స్వామి దేవాలయం ఆదాయ ఖర్చు పట్టికను సమర్పించారు.అలాగే 202527 రెండు సంవత్సరానికి దేవాలయ కమిటీ అధ్యక్షులుగా తోట ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మెరుకుల మనోహర్, కోశాధికారి కనుకుంట్ల రవి కుమార్, కార్యవర్గ సభ్యులుగా తుమ్మేటి బుచ్చిరాజు, నీలారపు రాజ్ కుమార్, కనుకుంట్ల శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు.

## లక్ష్మీదేవిపేటలో కాంగ్రెస్‌కు భారీ షాక్



**ప్రజాపక్షం/ములుగు:** లక్ష్మీదేవిపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి భీరెల్లి స్వప్న మనోజ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. లక్ష్మీదేవిపేట గ్రామంలో మాజీ వార్డు సభ్యులు, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల పున్నం తిరిగి బిఆర్ఎస్‌లోకి రావడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లక్ష్మీదేవిపేట గ్రామంలో గత 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులే మన అభ్యర్థిని గెలిపిస్తాయని అన్నారు. ప్రభుత్వం అబద్దపు హామీలతో కాలయాపన చేస్తుందని, ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని అన్నారు. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని, ప్రజలందరూ గమనిస్తున్నారని ఖచ్చితంగా పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు.

## బిఆర్ఎస్ సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/ మరిపెడ:** బిఆర్ఎస్ పార్టి సూచించిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్దిని ప్రచారం చేస్తూ బిఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు సభ్యులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని రెడ్యానాయక్ అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నాయకులు గుడిపూడి నవీన్ రావ్, బిఆర్ఎస్ యువజన నేత డియస్ రవిచంద్ర, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, మాజీ ఒడిసి ఏం ఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు రాంబాబు, మాజీ సర్పంచ్ గాదె అశోక్ రెడ్డి, తాళ్ల పెల్లి రఘు, గుడిపూడి శ్రీనివాసరావు, కొన్నె వెంకన్న, కాలునాయక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గునిగంటి కృష్ణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి గునిగంటి కృష్ణను పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, బి ఆర్ ఎస్ నాయకులు రాజేశ్వరరావు, రవీందర్, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించుటకు ఎన్నికల అధికారులు ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిషనర్ బి. బాల మాయాదేవి రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆదివారం రెండవ విడత నామినేషన్ల ప్రక్రియను పరిశీలించడానికి సాధారణ పరిశీలకులు సంబంధిత మండలాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగెం, గీసుకొండ, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో స్క్రూటిని ప్రక్రియను పరిశీలించారు. స్క్రూటినిలో ఎన్నికల నామినేషన్ల రికార్డుల సంరక్షణ, అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ, ఎన్నికల నియమ నిబంధనలను తూచ పాటిస్తూ పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. తదనంతరం రెండవ విడత నామినేషన్ల స్వీకరణ జరుగుతున్న మండలాలు సంగెం, గీసుకొండ, నల్ల



బెల్లి, దుగ్గొండి మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ల దరఖాస్తుల స్వీకరణ, నిబంధనల మేరకు ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో లోపాలు చోటుచేసుకోకుండా, ప్రతి దశను నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనల మేరకు సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని, ఎవరైనా నియమావళిని ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పరిశీలనలో జిఎం ఇండస్ట్రియల్ అధికారి నర్సింహమూర్తి ,సంబంధిత మండలాల తాహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

## బిసి రిజర్వేషన్ల సాధనకు హైదరాబాద్‌లో యుద్ధభేరి మహాసభ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బీసీ రిజర్వేషన్ల సాధనకై హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభకు బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి బీసీలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హన్మకొండ నక్కలగుట్ట, హరిత హోటల్ నుండి తరలి వెళుతున్న వాహనాలకు బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ఇప్పుడు ప్రకటించిన రిజర్వేషన్లలో బీసీలకు 17 శాతం మాత్రమే వచ్చాయని, గతంలో ఉన్న రిజర్వేషన్లలో 23% నుంచి 17 శాతం కుదించి, ఐదు శాతం రిజర్వేషన్లను తగ్గించారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పార్టీపరంగా 42% రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. జనరల్ స్థానాలలో బీసీలకు అన్ని పార్టీలు అధికారికంగా 42 శాతం రిజర్వేషన్లను కల్పించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, మాట తప్పితే అన్ని పార్టీలపై తిరుగుబావుట ఎగురవే



స్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం 9 ప్రకారం గతంలో ఇచ్చిన 42% రిజర్వేషన్ల ప్రకారం బీసీలకు ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అన్ని పార్టీలు సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్రరాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజా దేవి, భీమగాని యాదగిరి గౌడ్, మడిశెట్టి నాగరాజు, తేళ్ల కిషోర్, సుగుణ, గొట్టే మహేందర్, చాగంటి రమేష్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో భూపాలపల్లి మండలం రామ్ నాయక్ తండా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోరిక అమృ నాయక్ కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. గత ప్రభుత్వం చేసిన పనులు అదే విధంగా రాంనాయక్ తండాను ప్రత్యే



కంగా గ్రామ పంచాయతీ కేటాయించినందుకు కేసీఆర్ చేసిన పనులు, పథకాలు చాలా బాగున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే తప్ప ఈ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ ఒకటి కూడా నెరవేర్చలేదని తప్పకుండా రానున్న కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కేసిఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు ప్రవేశపెట్టిన పథకాలు నచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోరిక జగన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అంగోత్ సంపత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక ప్రేమ్ సింగ్ నాయక్, పోరిక ప్రతాప్ సింగ్, మాజీ వార్డు సభ్యులు విస్లావత్ రాజ్ కుమార్, పోరిక సురేష్ కుమార్, పోరిక కిషోర్, పాద్య భాస్కర్, ధరంసోత్ బాల్ రాజ్, పోరిక శ్రీరామ్, భూక్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడుత సర్పంచ్ ఎన్నికల నామినేషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని 12 గ్రామ పంచాయితీలకు రెండవ విడుత నామినేషన్ల పర్వం ఆదివారం ప్రారంభం కాగా కమ్మరిపేట గ్రామం నుండి మూడు సర్పంచ్ అభ్యర్థులు, పీచర గ్రామం నుండి ఒకటి సర్పంచ్ అభ్యర్థి ముగ్గురు వార్డు సభ్యులు, గొల్లకిష్టంపల్లి నుండి ఒకటి సర్పంచ్, చింతలతండా నుండి ఒకటి సర్పంచ్ అభ్యర్థి ఇద్దరు వార్డు సభ్యులు, వేలేరు నుండి ఒకరు వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేశారని అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అధికారి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. చింతల తండాలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం..! వేలేరు మండలంలోని చింతలతండా గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవమైనట్టుగా గ్రామంలో బాహాటంగానే చర్చజరుగుతోంది గ్రామస్తుల అభిప్రాయం మేరకు చింతలతండా గ్రామఅభివృద్ధికోసం గ్రామస్తులందరు ఏకమై ఏకగ్రీవంగా ఎన్నకోవడం జరిగినట్టుగా సమాచారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా మాలోతు రాజు,ఉపసర్పంచ్‌గా అభ్యర్థిగా మాలోతు భాస్కర్‌తోసహా ఎనిమిది మంది వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టుగా మండలంలో బాహాటంగానే చర్చకొనసాగుతుండగా గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా మాలోతు రాజు,వార్డు సభ్యులుగా ముగ్గురు వ్యక్తులు నామినేషన దాఖలు చేశారని బహిరంగా చర్చించుకుంటున్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు

**ప్రజాపక్షం/వేలేరు:** గ్రామపంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవ్వరైనా ఉద్దేశ పూర్వకంగా రెచ్చగొట్టే పోస్టులు సోషల్ మీడియాలోగానీ ఇతర మాధ్యమాలలో పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఇదివారి వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీనా దుష్ప్రచారం జరుగుతుంది కనుక అలాంటి పోస్టులు పెట్టిన వ్యక్తిపై,గ్రూప్ అడ్మిన్‌లపై కూడా కేసునమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఎసై ఎ సురేష్ ఒకప్రకటనలో తెలిపారు.

## నామినేషన్ వేసే అభ్యర్థులు నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో 3 నుండి 5వరకు జరిగే మూడో విడత నామినేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థులు వారిని బలపరిచే వ్యక్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముందస్తుగా ఎలాంటి బకాయిలు లేకుండా నో డ్యూ సర్టిఫికెట్ తీసుకొని నామినేషన్ దాఖలు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఒక ప్రకటనలో సూచించారు. నామినేషన్ దాఖలు సమయంలో ఎలాంటి పన్ను బకాయి లేకుండా ఉండాలని ఈ సందర్భంగా కార్యదర్శి అభ్యర్థులకు సూచించారు.

## కాళేశ్వరం సర్పంచ్ బరిలో మాజీ సర్పంచుల భర్తలు ఢీ..?

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సర్పంచ్ ఎన్నికల బరిలో తలపడేందుకు ఇద్దరు మాజీ సర్పంచ్ భర్తలు "ఢీ" అంటున్నారు. కాళేశ్వరం పంచాయతీ సర్పంచ్ స్థానం బిసి జనరల్ కు కేటాయించగా ఈ స్థానంలో ఇంకా నామినేషన్ ప్రకియ ప్రారంభం కానప్పటికీ ఎవరికి వారే ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున తాజా మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత భర్త మోహన్ రెడ్డి రంగంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ మేంగాని మాధవి భర్త అశోక్ సర్పంచ్ పోటీలో తలపడనున్నారు.

## టేకుమట్లలో మొదటి రోజు16 సర్పంచ్‌లు, వార్డుసభ్యులు 04 నామినేషన్

**ప్రజాపక్షం/టేకుమట్లః** మండలంలో రెండవ విడుత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మొదటి రోజు సర్పంచ్‌కి 16,వార్డు సభ్యులకు 04 నామినేషన్లు దాఖాలు అయినట్లు ఎంపిడివో పనస అనిత తెలిపారు.మండలంలోని 8 క్లస్టర్లలో 25 గ్రామ పంచాయితిలలో ఆదివారం సర్పంచ్‌లకు దాఖాలు అయిన నామినేషన్లు ఆరెపల్లి గ్రామంలో 03,దుబ్యాలలో 01,మందలోరిపల్లి 01,ఎంపేడు 01,కుదనపల్లి 01,గుమ్మడవెల్లి లో 01,ఆశిరెడ్డిపల్లిలో 02,వెలిశాలలో 01,వెంకట్రావ్‌పల్లి లో 01,బూర్నపల్లిలో 03,ద్వారకపేటలో 01 మొత్తం 16.వార్డు సభ్యులు ఎంపేడు01,గర్మిళ్లపల్లిలో 02,బూర్నపల్లిలో 01 మొత్తం 04 నామిపేసణ్లు దాఖాలు అయ్యాయి అని అధికారులు తెలిపారు.

## ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలి

**ప్రజాపక్షం/ములుగు:** రెండవ విడత నామినేషన్ల దృష్ట్యా ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలని ములుగు మండలాధ్యక్షుడు రాయంచు నాగరాజు అన్నారు. స్థానిక సంస్థల సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల సన్నాహక సమావేశం ములుగు జిల్లా కార్యాలయంలో మండలాధ్యక్షులు రాయంచు నాగరాజు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల ఎన్నికల ఇన్‌చార్జిగా జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మొదలైన రెండవ విడత నామినేషన్ ప్రక్రియలో ములుగు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం బిజెపి అభ్యర్థులు నామినేషన్ వేసే విధంగా ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్‌టి మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు 329మంది వార్డుసభ్యులకు 1048మంది నామినేషన్స్

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలోని శని వారం రోజన సర్పంచ్‌లకు వార్డు సభ్యులుకు నామినేష న్ల ప్రక్రియ ముగియడంతో మండలంలోని 41 గ్రామ పంచాయతీలకు 329మంది నామినేషన్లు దాఖలుచేశా రు. 354 వార్డు సభ్యులులకు 1048 మంది నామినే షన్ దాఖలు చేశారని ఎంపీడీవో సత్యనారాయణ తెలి పారు.అప్పరాజుపల్లి సర్పంచ్‌లకు 10 మంది వార్డు స భ్యులు 28 మందినామినేషన్స్ అయోధ్యపురం సర్ప ంచ్ 7 మందివార్డు సభ్యులు 29మంది నామినేషన్స్ భూపతిపేట 9 మంది వార్డు సభ్యులు 37 మంది నామి నేషన్స్ బొద్దుగోండ సర్పంచ్‌లకు 7 మంది వార్డు స భ్యులు 19 మంది నామినేషన్స్ బొల్లెపల్లి సర్పంచ్‌లకు 8మందివార్డు సభ్యులు 40 మంది నామినేషన్స్ బ్రాహ్మ ణపల్లి సర్పంచ్‌లకు 5మంది వార్డు సభ్యులు 27 మంది నామినేషన్స్ చిన్న ఏల్లాపురం సర్పంచ్‌లకు 8 మంది వార్డు సభ్యులు 24 మంది నామినేషన్స్ చిర్రకుంట తండా సర్పంచ్‌లకు 4 మంది వార్డు సభ్యులు 8 మంది నామినేషన్స్ దామరవంచ సర్పంచ్‌లకు 6మంది వార్డు సభ్యులు 30 మంది నామినేషన్స్ దుబ్బగూడెం సర్పం చ్‌లకు 6మంది వార్డు సభ్యులు 16 మంది నామినేషన్స్ ఏపూరు సర్పంచ్‌లకు 17 మంది వార్డుసభ్యులు 30మంది నామినేషన్స్ గాజులగట్టు సర్పంచ్‌లకు 5మంది వార్డుసభ్యులు 28 మంది నామినేషన్స్ గన్యా చక్రుతండా సర్పంచ్‌లకు 6 మంది వార్డుసభ్యులు 31మంది నామినేషన్స్ గోవిందాపురం సర్పంచ్‌లకు 5 మంది వార్డుసభ్యులు 16మందినామినేషన్స్ గూడూరు సర్పంచ్‌లకు 9 మందివార్డు సభ్యులు 73మంది నామి నేషన్స్ గుండెంగ సర్పంచ్‌లకు 7 మంది వార్డుసభ్య లు33మంది నామినేషన్స్ హరిచంద్రుతండా సర్పంచ్ లకు 8 మంది వార్డుసభ్యులు 20మంది నామినేషన్స్ జెగన్నాయకులగూడెం సర్పంచ్‌లకు 7 మందివార్డుస భ్యులు 24మంది నామినేషన్స్ జంగుతండా సర్పంచ్ లకు 9మంది వార్డుసభ్యులు10మందినామినేషన్స్ కొబల్‌తండా సర్పంచ్‌లకు 14మందివార్డుసభ్యులు 22మంది నామినేషన్స్ కొల్లాపురం సర్పంచ్‌లకు 7మం దివార్డుసభ్యులు 27మంది నామినేషన్స్ లక్ష్మీ పురం తండా సర్పంచ్‌లకు 9మంది వార్డుసభ్యులు 16మంది నామినేషన్స్ లైన్‌తండా సర్పంచ్‌లకు 15 మంది వార్డు సభ్యులు 22మంది నామినేషన్స్ మచ్చర్ల సర్పంచ్‌లకు 6 మందివార్డుసభ్యులు 35మంది నామినేషన్స్ మదనా పురం సర్పంచ్‌లకు 4మందివార్డుసభ్యులు17మంది నామినేషన్స్ మర్రిమిట్ట సర్పంచ్‌లకు 14మంది వార్డుస భ్యులు 37మంది నావినేషన్స్ మందివార్డుసభ్యులు 18మంది నామినేషన్స్ రాములు తండా సర్పంచ్‌లకు 6మంది వార్డుసభ్యులు 18మంది నామినేషన్స్ సక్రు తండా సర్పంచ్‌లకు 8 మందివార్డుసభ్యులు 21మంది నామినేషన్స్ సీతానాగరం తండా 'సర్పంచ్‌లకు 8 మంది వార్డుసభ్యులు 26మంది నామినేషన్స్ తీగలవేణి సర్పంచ్‌లకు 12 మంది వార్డుసభ్యులు 18మందినామి నేషన్స్ తేజవత్ రామ్‌సింగ్‌తండా సర్పంచలకు 4 మందివార్డుసభ్యులు 30మంది నామినేషన్స్ వెంగం పేట సర్పంచ్‌లకు 5 మందివార్డుసభ్యులు17మంది నామినేషన్స్ ఎర్రకుంటతండా సర్పంచ్‌లకు 10 మంది వార్డుసభ్యులు 20మంది నామినేషన్స్ దాఖలు చేశారు.

## సల్లంగా చూడు.... దొంగ మల్లన్న స్వామి

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** సల్లంగా చూడు దొంగ మల్లన్న స్వామి అంటూ భక్తుల శరణు ఘోషలతో ఆలయ పరిసర ప్రదేశాలు ప్రతిధ్వనించాయి.జగి త్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న )జాతర ఉత్సవాలు భాగంగా ఆది వారం ,జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం ,వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజ నంతో జాతర పరిసర ప్రదేశాలు కిక్కిరిసిపో యాయి.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు .భక్తులు బెల్లం పానకంతో వండిన బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి తమ ఇష్ట దైవానికి బోనాలు సమర్పించినారు .అనం తరం క్యూ లైన్ లో వెళ్లి గర్భగుడి లోని స్వామివా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు .ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి ముక్కులు చెల్లిం చుకున్నారు.ఆదివారం జాతర సందర్భంగా సుమారు 45 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా వివిధ సేవ టికెట్ల ద్వారా రూ .ఒక లక్ష నాలుగు వేల ఐదు వందల నలభై ,రూపా యలు ఆదాయం సమకూరినట్లు ఈవో విక్రమ్ ,ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య పేర్కొన్నారు.

## అంతర్గాం, పాలకుర్తిల్లో నామినేషన్ దాఖలు



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం నియోజ కవర్గం అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని గ్రా మాల్లో సర్పంచి, వార్డు పదవులకు మొదటిరోజు ఆ దివారం నామినేషన్లు దాఖలు అయ్యాయి. అంత ర్గాంలో 15 సర్పంచి, 132 వార్డు సభ్యులు, పాలకు ర్తిలో 16 సర్పంచి, 156 వార్డు సభ్యుల పదవులకు రెండొ విడత ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అంతర్గాం మండలంలో సర్పంచి పదవికి 12, వార్డు పదవులకు 15, పాలకుర్తి మండలంలో సర్పంచి పదవికి 32, వార్డు పదవులకు 44 నామి నేషన్లు దాఖలు అయ్యాయి. అంతర్గాం టిటిఎస్ (గ్రామంలో సర్పంచి పదవికి ఇండిబెల్లి రామకృష్ణ( విజయ్), అంగోతు రవి నాయక్, మూర్మూర్ సర్పంచి పదవికి మగ్గిడి ఉమాదేవి సాగర్‌లు నామి నేషన్లు దాఖలు చేశారు. అంతర్గాంలో ఎన్నికల అధి కారి వేముల సుమలత, పాలకుర్తిలో ఎన్నికల అధి కారులు ఆయా నామినేషన్ దాఖలు కేంద్రాలను పరిశీలించారు.

## స్కూల్ వ్యాన్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రైవేట్ పాఠశాలల స్కూల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ది కాకతీయ ప్రవేట్ స్కూల్స్ బ్రాండ్ డ్రైవర్స్ మరియు క్లీనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశా నికి సిపిఐ కాంగ్రెస్ బిజెపి డిఎస్‌పి టిఆర్‌పి ఏఐటీ యూసీ విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్‌ఎఫ్, ఎన్ ఎస్ యుఐ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోతుకు.ప్రవీణ్ కుమార్, పీప్పాల రాజేం దర్, గీసా సంపత్, క్యాథరాజు సతీష్,కొత్తూరి రవీం దర్, రవి పటేల్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్,మట్టే వాడ సురేష్ లు హాజరై మాట్లాడుతు ది కాకతీయ స్కూల్ వ్యాన్ డ్రైవర్ క్లీనర్ అసోసియేషన్ మూడు డిమాండ్లు డ్రైవర్ వేతనం 20వేల రూపాయలు, క్లీనర్ వేతనం పదివేల రూపాయలు మరియు 12 నెలల జీతం చెల్లించాలని ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్లతో ప్రవేట్ స్కూల్ యాజ మాన్యం (ట్రస్మా) ముందు తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క డిమాండ్ కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ప్రతి సంవత్సరం స్కూల్ ఫీజులు పెంచుకుంటూ పోతూ యాజమాన్యం లాభాలలో ఉన్న ప్పటికీ డ్రైవర్లకు, క్లీనర్లకు జీతాలు పెంచకపోవడం చాలా దారుణమని అన్నారు. ఈ సమావేశంలో ది కాక తీయ ప్రవేట్ స్కూల్ వ్యాన్స్ మరియు క్లీనర్ అసోసియే షన్ నాయకులు నాతరి ప్రదీప్, పువ్వాడ రాంబాబు, జైద నర్సింగ్, మీసాల శ్రీనివాస్, జైద మధు, బొల్లపల్లి అశోక్, ఓరిగంటి కిరణ్, ఎండి షఫీ, నేలి మొగిలి, దుబ్బాక సందీప్ తదితరులు వందమంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి 50 మంది బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/సంగెం:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలు వేగ ం పుంజుకోవడంతో, స్థానిక సంస్థల ఎన్నికలకు ముం దు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతు న్నాయి. హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఈ చేరికల పర్వం జరిగింది.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో చేరి కలుసంగెం మండలం, గవిచర్ల గ్రామానికి చెందిన దా దాపు 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో ము ఖ్యంగా బీఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ పెంతల మో హన్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కొండోజు జ గదీశ్ ఉండడం గమనార్హం.పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండు వాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.స్థాని క సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రా నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజ లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనను గమని స్తున్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్య ంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని గ్ర హించి, బీఆర్ఎస్,కార్యకర్తలకు భరోసా: కాంగ్రెస్ ప్ర జా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీ సుకెళ్లి, పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పెంతల శ్రీనివాస్, సుధాకర్, కర్ణాకర్, సతీష్, మహేష్, బుచ్చి రెడ్డి, సాంబరాజు తదితరులు ఉన్నారు. ఈ చేరికతో గవిచర్లలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైనట్లు పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బాయ్స్‌లకు స్వెటర్ల పంపిణీ



**ప్రజాపక్షం/తొర్రూరు:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఆదివారం పేపర్ బాయ్స్‌లకు స్వెట ర్లను పంపిణీ చేశారు. అనంతరం లావణ్య మెడికల్ షాపు నిర్వాహకులు మాదారపు వేణుగోపాల్ తండ్రి మాదారపు కృష్ణమూర్తి జ్ఞాపకార్థం మెడికల్ షాపు ముందు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా పీడీజీ డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేపర్ బాయ్సులు తెల్లవారు జామున చలిలో వణు కుతూ పేపర్లను వేస్తుండటాన్ని గమనించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వెటర్లను అందజేయడం అభినందనీయ మన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రామన ర్సయ్య మాట్లాడుతూ పేపర్‌బాయ్స్‌లు తెల్లవారు జాములోనే వివిధ పత్రికలను పాఠకులకు అందజేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీలు దామెర సరేశ్, డాక్టర్ యాదగిరిరెడ్డి, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, పి.వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోన గిరి శంకర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలలో ఆదివాసీ యువత బరిలో నిలవాలి



**ప్రజాపక్షం/నూగురు/వెంకటాపురం:** ఆదివారం వెంకటాపురం మ ండలం కొమరం భీం కాలనీలో ఆదివాసీల సమీక్ష సమావేశం ల క్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిఎస్‌పి రా ష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఎ న్నికలలో ఆదివాసి యువతే బరిలో నిలవాలని ఆదివాసి యువతకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీల మాయ మాటలు నమ్మి 70 ఏళ్లుగా ఆదివాసీలు మోసపోతూనే ఉన్నారని ఆయన మం డిపడ్డారు. 1976 సంవత్సరంలో ఓటు బ్యాంకు కోసం లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలా? లేక పోతే గత ప్రభుత్వం (బిఆర్ఎస్) పార్టీ ఏకంగా గిరిజనేతరుల 9 కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతామని కె సిఆర్ అసెంబ్లీ తీర్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ కి ఓట్లు వేయాలా? అ ని ఆయన రాజకీయ పార్టీలను సూటిగా ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఉ న్నప్పుడు ఎస్టీ జాబితా లో 9 కులాలను కలుపుతామని తీర్మానం చే సిన తీర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందుకే రాజకీ య పార్టీలకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థులుగా స ర్పంచ్ ఎన్నిక లో ఆదివాసి యువత బరిలో నిలవాలని ఆయన అ న్నారు. ఎస్టీ జా బితా నుండి లంబాడీలను తొలగిస్తామని రాజకీయ పార్టీల మేనిఫెస్టో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కొమరం భీం కాలనీ ఆదివాసీల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేదంటే రాజకీయ పార్టీ లను బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ స మావేశంలో తాటి రాజేష్, గోపి, మంగయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధి పట్ల అప్రమత్తం




**ప్రజాపక్షం/నర్సంపేట:** మూర్ఛ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని న్యూరో ఫిజీషియన్ డాక్టర్ అమృత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డిలు అన్నారు. నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మూర్ఛ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగికి మూర్ఛ వ్యాధి వచ్చినప్పుడు దగ్గరలో ఎలాంటి వస్తువులు ఉంచకూ డదు అని చేతిలో ఇనప వస్తువులు పెట్టకూడదన్నారు. రోగికి మూర్ఛ వచ్చినప్పుడు మెదడు తన కంట్రోల్ లో ఉండదని అలాంటి అప్పుడు ఆ వస్తువులతో తనకు హాని జరగవచ్చు కావున ఏలాంటి వస్తువులు దగ్గర ఉంచకూడదన్నారు. మూర్ఛ వచ్చి తను స్పృహలోకి వచ్చాక వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. బిపి కోసం మందులు వాడుతున్న రోగి డాక్టర్ ను సంప్రదించకుండా బిపి కంట్రోల్ లో ఉందని మాత్రలు వేసుకోవడం మానొద్దన్నారు. మూర్ఛ రోగి సమయానికి వైద్యం అందుకోలేకపోతే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి మందగించడం నరాలు సచ్చుపడిపోవడం పక్షవాతం లాంటి జబ్బు లకు గురవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు, హాస్పి టల్ డైరెక్టర్లు గోనె యువరాజు, బీరం నాగిరెడ్డి, అనంతగిరి రవిచారి, పిఆర్‌ఓ లు రవి రెడ్డి, బాలకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ నిర్వాహకుడిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో ఆదివారం జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న)జాతర ఉత్సవాల సందర్భంగా జాతరలో ఒక వ్యక్తి బెట్టింగ్ టోకెన్స్ ద్వారా గ్యాంబ్లింగ్ (అందర్ బహార్) ఆట నిర్వ హిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రూ .4వేల రూపాయలు నగదు మూడు బెట్టింగ్ టోకెన్స్ స్వాధీన పరుచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డికి తెలిపారు.




## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో రెండవ విడత గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్ ప్రక్రియ కేంద్రాలను ఆదివారం మెదక్ ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ కొనసాగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే అభ్యర్థులు కూడా అధికారుల సూచనలను పాటించాలని కోరారు.



## గిరి'జనులు' ఏకమయ్యారు

### శ్రీరాంతండాలో యువకుడిని వరించిన సర్పంచ్ పదవి

**ప్రజాపక్షం/అక్కన్నపేట :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మూడో విడత ఎన్నికలకు ఎస్ఈసీ అధికారులు బుధవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. కాగా మూడో విడత ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల పర్వం కొనసాగుతోంది. సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ డివిజన్ పరిధిలో మూడవ విడుత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో అక్కన్నపేట మండలంలో శ్రీరాంతండా సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవంగా ఖరారైంది. పోటీ లేకుండానే పార్టీలకతీతంగా తండా వాసులంతా ఏకమై తండాకు చెందిన యువకుడు భానోతు వెంకటేష్‌ను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాం తండా వాసులు సంబరాలు జరుపుకున్నారు. ( గ్రామ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ భానోతు వెంకటేష్ పేర్కొన్నారు.




## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచారంలో భాగంగ పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా రోడ్ షోలు, ర్యాలీలు, మీటింగ్స్, లౌడ్ స్పీకర్ ఎలక్షన్ ప్రచారం సంబంధించి పర్మిషన్ కొరకు తహసీల్దార్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలి. ఒకవేళ ఎలాంటి పర్మిషన్ లేకుండా ర్యాలీసు రోడ్ షోలు లౌడ్ స్పీకర్ పెట్టినచో ఎలక్షన్ కోడ్ ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై శంకర్ తెలిపారు.

# పాండవపురం సర్పంచ్ ఏకగ్రీవం





**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సర్పంచ్ నామినేషన్ల దాఖలుకు ముందే పాండవపురం సర్పంచ్‌ను ఏకగ్రీవం చేసినట్లు సమాచారం. సిద్దిపేట అర్బన్ మండలం పాండవపురం(బొగ్గులోనిబండ) గ్రామంలో సర్పంచ్ పదవికి కొందరు పోటీపడగా గ్రామంలోని పెద్దల సమక్షంలో వేలంపాట నిర్వహించగా సర్పంచ్ పదవిని ఆశించిన వ్యక్తులు వేలంలో పాల్గొని చివరికి ఇకరు సుమారు 16లక్షల రూపాయలు కుల సంఘానికి ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు సమాచారం. పాండవపురం గ్రామంలో సుమారు 200 మంది ఓటర్లు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. గ్రామ సర్పంచ్ జనరల్‌కు కేటాయించారు నేటి నుండి డిసంబర్ 2 వరకు నామినేషన్లకు గడువుంది. అప్పటి వరకు ఏకగ్రీవమా..లేదా అనే విషయం తేలాల్సి ఉంది.

**పొన్నాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వెంకటయ్య నామినేషన్**

*** తొలి రోజు సర్పంచ్‌కు 17, వార్డులకు 56 నామినేషన్లు**

సిద్దిపేట జిల్లాలో 2వ విడత నామినేషన్‌లు ఆదివారం ప్రారంభం కాగా, మొదటి రోజు సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అమ్ముల వెంకటయ్య, తడ్కపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బాస్కర్‌గౌడ్‌లు నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని 12 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా, మొదటి రోజు మండల వ్యాప్తంగా సర్పంచ్ స్థానాలకు 17 నామినేషన్లు, వార్డులకు 56 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. తొలి రోజు ఎన్సాన్‌పల్లి 1,కిష్టసాగర్ 1,మందపల్లి 1,మిట్టపల్లి 5,నాంచార్‌పల్లి 2,పొన్నాల 2,తడ్కపల్లి 3,వెల్కటూర్ 1,ఎల్లుపల్లి 1సర్పంచ్‌కు నామినేషనలు ధాఖలు కాగా, పాండవపురం,బక్రిచెప్యాల, బూర్గుపల్లి గ్రామాల సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు ధాఖలు కాలేదు. తడ్కపల్లిలో అత్యధికంగా వార్డు స్థానాలకు 16నామినేషన్లు దాఖలైనాయి.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

### గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామానికి చెందిన మొద్దు మహేందర్ గ్రామ యువకులతో కలిసి వంటేరు ప్రతాపరెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వంటేరు ప్రతాపరెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి మొద్దు సౌమ్య మహేందర్‌ను కూచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొద్దు సౌమ్య మహేందర్ ను కూచారం గ్రామ సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలను యువకులను మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు పంజా బిక్షపతి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉదయ్ రంజన్ గౌడ్, నందు గౌడ్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## భారతీయ కళామహోత్సవాన్ని సందర్శించిన విద్యార్థులు

### కళామహోత్సవంలో ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్ విద్యార్థులు




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** హైదరాబాద్ పరిధిలోని బొల్లారంలో గల రాష్ట్రపతి భవన్‌లో నిర్వహిస్తున్న భారతీయ కళామహోత్సవాన్ని ఆదివారం సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన స్టాల్స్‌ను విద్యార్థులు పరిశీలించి,భారత దేశపు సంప్రదాయాలు మరియు సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారిమాసింగ్ మాట్లాడుతూ ఈ తరహా స్టాల్స్ విద్యార్థులకు వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలను నేర్చుకొనుందుకు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కార్మిక పక్షపాతి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు సిద్దిపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నేత, మున్సిపల్ కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదినం పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కోసం వివేక్ వెంకటస్వామి అహర్నిశలు కృషిచేస్తారన్నారు. వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు తమ వార్డులో పెద్ద ఎత్తున నిర్వహించకోవటం సంతోషాన్ని కల్గించిందన్నారు. భవిష్యత్తులో వివేక్‌వెంకటస్వామి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఆనంతరం కెక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్. సీనియర్ నాయకులు చంద్రశేఖర్. మార్క సతీష్, రియాజ్, గయాస్, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

*** అంబేద్కర్ చౌరాస్తాలో కెక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, రాజబహాదూర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ పార్కులో కెక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివెక్ వెంకటస్వామి జిల్లా ఇంచార్జి మంత్రిగా వచ్చినప్పటి నుండి జిల్లాలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. భవిష్యత్తులో జిల్లా ప్రగతిలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షాబోద్దీన్. దాస అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసేవరకు ప్రజావాణికి ఎవ్వరూ రావద్దు

### కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట :** డిసెంబర్ 1న 2025 రోజున కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజావాణి నిర్వహించటం లేదని కలెక్టర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసేవరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించటం జరగదన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమం కోసం ఎలక్షన్ కోడ్ ముగిసేవరకు కలెక్టరేట్ కార్యాలయంకు రావద్దని కలెక్టర్ హైమావతి తెలిపారు.

## బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** బిజెపి పార్టీకి చెందిన సికింద్లాపూర్ మాజీ సర్పంచ్ కాశ ఆంజనేయులుచారి కమలం పార్టీకి గుడ్‌బై చెప్పేసి గులాబి పార్టీలో చేరిపోయారు. మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు తన అనుచరులతో పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే బిఆర్ఎస్ పార్టీకి గెలుపు సోపానాలు అవుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటిసి పబ్బమహేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మాజీ ఉపసర్పంచ్ రామారం నర్సింలు, సేగూరి కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గురువును మించిన దైవం లేదు

### మనోహర్‌ను సన్మానించిన నాగరాజు

**ప్రజాపక్షం/కొల్చారం :** విద్యలోనే గురు శిష్యులు కాదు వృత్తిలో సైతం ఉంటారని నిరూపించిన సంఘటన మండల కేంద్రం కొల్చారంలో చోటుచేసుకుంది. మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం పిఏసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్ ప్రజాప్రతినిధి అయినప్పటికీ వృత్తిరీత్యా కుక్కర్ వంటలలో నైపుణ్యం కలిగిన యోధుడు ఆయన వద్ద శిష్యరికం పొందిన అదే గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుమ్మరి నాగరాజ్ తన తోచిన విధంగా గురువుకు శాలువాతో సన్మానం చేసి శిష్యుడు అనిపించుకున్నాడు. గురువుకి శిష్యుని సన్మానం అంటే శిష్యుడు తన గురువు పట్ల కృతజ్ఞత, గౌరవం తెలిపే ఒక అద్భుతమైన ఆచారం. ఇది శిష్యుడు గురువుకు కృతజ్ఞతలు తెలిపే ఒక సంప్రదాయం, ఇతని వద్ద ఎంతోమంది శిక్షణ పొంది ఇప్పుడు జరుగుతున్న శుభకార్యాలలో వంట మాస్టర్ గా చెలామని అవుతున్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, రామకృష్ణ గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, ముత్యం శ్రీను, ఆనంద్, నాగేందర్, రాజిరెడ్డి, సంజీవ్ రావు, దశరథ, ఉపేందర్ గౌడ్ ,వై.శేఖర్, చింతల యాదగిరి, పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, సుదర్శన్, వనమాల శ్రీధర్, అనిల్, సాయికుమార్, యాదగిరి, చింతల యాదగిరి, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, వడ్డే రాజు, బండి శీను, కృష్ణ,యాదగిరి,ఆర్కేల నాగరాజు, రెనందర్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన 8 మంది విద్యార్థులకు వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్ డబ్ల్యూ ఏ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందిస్తున్నామని జిల్లా అధ్యక్షులు మోతే దేవి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చదువులో రాణించే విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అన్నారు. పేద విద్యార్థులు పుట్ట రీచా, సిలివరి వికాస వర్ధన్, గుగ్గిల్ల అలేఖ్య, ఎర్రవెల్లి అక్షయ, ఈ .పూజశ్రీ, చీకట్ల అక్షయ, కన్నం చందు, జిల్ల వర్షిత విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున అందించడం జరిగిందన్నారు. సామాజిక దృక్పథం కలిగిన మిత్రులతో ఏర్పాటుచేసిన ఈ సంస్థ ఎస్ డబ్ల్యూ ఏ అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో ఈ సంస్థ తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దబ్బెడ హనుమాన్లు, పదవీ విరమణ చెందిన మారం స్వదేశ్ కుమార్, బాల్రెడ్డి, రవీందర్ రెడ్డిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పంజాల వెంకటేశ్వర్లు, వడ్లకొండ చంద్రం పాతూరు మహేందర్ రెడ్డి , మధుకర్ రావు,దుమాల రమానాద్ రెడ్డి ,గోవర్ధన్ , రాజలింగారెడ్డి ,మదుసూదన్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,బాల్రెడ్డి, మైలారం తిరుపతి, బుస రాజేందర్ ,గోవర్ధన్ రెడ్డి సిద్ధంశెట్టి శ్రీనివాస్ ,సకినాల భాస్కర్ ,హనుమాన్లు ,తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రవీందర్ రెడ్డి కదిరె శ్రీనివాస్, విక్కుర్తి అంజయ్య, హన్మంత రెడ్డి, కిషన్ రావు, శనగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ డిమాండ్..

**ప్రజా పక్షం / మెట్‌పల్లి :** పురపాలక సంఘం లోని పలు విభాగంలో అక్రమాలు జరుగుతున్నాయి అని బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ అన్నారు. పట్టణంలోని భారతీయ జనాతా పార్టీ కార్యలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పట్టణలోని అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్న పట్టణ ప్రణాళిక విభాంగ అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారు. రెవెన్యూ విభాగంలో నూతన ఇంటి నెంబర్‌లు పేరు మార్పిడి, సానిటేషన్ విభాంగంలో డిజిల్, బ్రీచింగ్ పౌడర్, ఫినాలే. పైన అక్రమలు జరుగుతున సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. పాలు విభాగంలో సంవత్సరాల నుండి పాతుకపోవడ వంతో అవినీతి జరుగుతుంది. దీనిపైన విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్మి సుంకేటి విజయ్, ఉపాధ్యక్షుడు బోడ్ల నగేష్, కోశాధికారితల్లోజిభాస్కర్‌తదితరులుపాల్గోన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల పై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఆదివారం ఏ ఏం ఆర్ గార్డెన్ లో సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రా కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ హాజరు అయ్యారు .ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంత్ గౌడ్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,చిట్టినేని శ్రీనివాస్ రావు, మెంగని మహేందర్,కస్తూరి కార్తీ క్ రెడ్డి, కోల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చికోటి మహేష్, వరి వెంకటేష్, మీస శంకర్, దీటి సత్యం, పద్మ, గూడ బాల్ రెడ్డి, మహేష్, హరీష్, నరేష్, మీస శ్రీను, వంశీ, వేణు, తదితరులుబీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

### మాజీ ఎమ్మెల్యే దాసరి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ప్రజలను ఓటు అడగాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ, డిసెంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని,పెద్దపల్లి లోని క్యాంప్ ఆఫీస్‌లో ఓదెల మండల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తూ సాగుతుందని విమర్శించారు. అలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ అభ్యర్థులను విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి తిరిగి ప్రజలతో నేరుగా మాట్లాడి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు – 420 హామీలు శూన్యమైపోయినట్లు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.కెసిఆర్ పాలనలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, రైతుబంధు, రుణమాఫీ, ఉచిత నీటి సౌకర్యంతో వ్యవసాయం అభివృద్ధి పథంలో నడిచిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి లైన్లలో నిలబడే పరిస్థితి వచ్చిందని, మహిళలకు వాగ్దానం చేసిన నాలుగువేల పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి, బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలనే సంకల్పం తో అందరూ ముందుకు సాగాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

(మొదటి పేజీ తరువాయి)

పిజిటి జువాలజీ గైడ్ టీచర్ గా వ్యవహరించ్చారు. ఇదే" ప్రదర్శనలో కండ్లపల్లి మోడల్ స్కూల్ నుంచి గ్రీన్ ఎనర్జీ" జూనియర్ విభాగంలో యాసర్ అబ్బాసి, సీనియర్ విభాగంలో ఎం.దినేష్ పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు. జగిత్యాల డీఈవో జగిత్యాల వివిధ మండలాలకు చెందిన ఎంఈఓలు, జిల్లా సైన్స్ ఆఫీసర్ గారి చేతుల మీదుగా తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపెల్లి విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రతిభను కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులను గైడ్ టీచర్ ను పాఠశాల ప్రిన్సిపల్ సరితా దేవి, ఇంచార్జి ప్రిన్సిపాల్ సతీష్, వైస్ ప్రిన్సిపల్ నాగేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# విద్యుత్తు కార్మిక బిడ్డగా కలను నేరవేర్చా!

(మొదటి పేజీ తరువాయి)

కోరినట్లు తెలిపారు. ఎన్నోవిధాల ఒత్తిడి తెచ్చి ఏలాగైన నూతన పవర్ ప్లాంటు నెలకొల్పాలని కృషి చేసినట్లు తెలిపారు. ఇన్నేళ్ల తర్వాత మంత్రి డి.శ్రీధర్‌బాబు సహకారంతో మా కల నేరవేరిందన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి, ప్రస్తుత మంత్రి డి.శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారుడు హార్కర వేణుగోపాల్‌రావు, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి విద్యుత్తు ప్లాంటు విస్తరణకై పోరాటం చేశామన్నారు. పెద్ద ఎత్తున బస్సు పాదయాత్ర చేపట్టామన్నారు. విద్యుత్తు ప్లాంటు ఆపే ప్రయత్నాలు ఏవరూ చేసిన ఊరుకూనేది లేదన్నారు. ఖబర్దార్ అంటూ ఇక్కడి ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. గోదావరిఖని, ఎన్‌టిపిసి, రామగుండం ప్రాంతాల్లో కబ్జా చేసి అక్రమంగా కట్టుకున్న షెడ్లను తొలగించి పెద్ద ఎత్తున రోడ్డు విస్తరణ చేపడ్తున్నామని, పేద చిరు వ్యాపారులకు స్థలం ఇచ్చి తిరిగి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కూల్చివేతలతో తాను కూడ బాధపడ్తున్నానని కానీ, అభివృద్ధి కావాలంటే తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఠాకూర్ అయోధ్యసింగ్, మనాలి ఠాకూర్, దీటి బాలరాజు, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, ఈదునూరి హరిప్రసాద్, ఇస్సంపల్లి అంజుల్, బందారపు బుగ్గరాములుగౌడ్, ఎండి.గౌస్‌బాబా, అప్పాసి శ్రీనివాస్, సిరిశెట్టి సతీష్‌గౌడ్, మిర్జా సలీంబేగ్, అష్రఫ్‌ఖాన్, సింగం సత్తయ్యగౌడ్, జెన్‌కో కార్మిక సంఘాల నాయకులు అబ్దుల్ నజ్మీ, అబ్దుల్ తఖీ, బొడ్డు యాదగిరి, టి.కృష్ణమూర్తి, ఎండి.సలీం, జాహంగీర్ అహ్మద్, మహ్మద్, నస్రీన్ బేగం, అనితాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్, కరపత్రాలు, ఫ్లెక్సీలు ఇతర ముద్రణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ)గడ్డం నగేష్ సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు మీడియా సంస్థల అడ్వర్టైజ్మెంట్ ప్రతినిధులు, ప్రింటింగ్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు, బాధ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారానికి సంబంధించి అడ్వర్టైజ్మెంట్, కరపత్రాలు, ఫ్లెక్సీలు ప్రింట్ చేసేందుకు వారి బ్యాంక్ ఖాతా నుంచే డబ్బులు చెల్లించాలని తెలిపారు. అడ్వర్టైజ్మెంట్, కరపత్రాలు, ఫ్లెక్సీలు ప్రింట్ లపై ప్రత్యేక కమిటీ పర్యవేక్షించి, పోటీలో ఉన్న అభ్యర్థుల వ్యయంలో జమచేస్తారని స్పష్టం చేశారు.

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్..

రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆదివారం పరిశీలించారు. బోయినపల్లి మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, కోరెం, స్తం భంపల్లిలోని ఆర్ఓ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిద్ధం గా ఉంచిన నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ పరిశీలించి, సూచనలు చేశారు.

# గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** తనను ముత్యంపేట గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తూ పాలేరుగా పనిచేస్తానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గౌరు నగేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ మాట్లాడారు .గ్రామాభివృద్ధి ద్యేయంగా గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పనులు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించానని, గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని కూల్చిన చోటే తిరిగి నిర్మాణం చేపట్టేలా చొరవ చూపుతానని ఈ విషయమై ప్రజలకు బాండ్ పేపర్ సైతం రాసిస్తానని ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు హామీఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వస్తున్నానని ప్రజలంతా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం చేపట్టారు. ఈయన వెంట పలుకుల సంఘాల నాయకులు, తదితరులున్నారు.

# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్



**ప్రజాపక్షం/ చొప్పదండి:** పట్టణంలోని శ్రీవెంకటేశ్వర మణికంఠ ఆలయ నూతన చైర్మన్‌గా పొన్నం రాజేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఆలయ ఆవరణలో నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన చైర్మన్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను గౌరవ అధ్యక్షులు వేంసాని రవీందర్ యాదవ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, మాజీ చైర్మన్లు నలుమాచు రామకృష్ణ, బొడిగే వెంకటేష్, బొడిగే వెంకన్న, కటకం మల్లికార్జున్, చే పూరి సత్యనారాయణ, పైడ మహేష్, చీకట్ల లచ్చయ్య వహించారు. కుందూరు శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో మాలాధారణ భక్తులకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట సత్యనారాయణ, మామిడాల నిరంజన్, పోరండ్ల భాస్కర్, ఏన్నం మునీందర్, దండే రవీందర్, దండే సత్యానందం, మరిమడ్ల రాజిరెడ్డి, పిల్లి ధర్మరాజు, నార్ల నాగరాజు, తాటిపల్లి సతీష్, చల్ల శివారెడ్డి, ఐట్ల మల్లేశం, బైరగోని రవీందర్, స్వాములు పాల్గొన్నారు.